بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 07.04.2017 (Telugu)**

**అల్‌జీరియా అహ్మదీయులు హింసకు గురగుచున్నారు. అల్లాహ్ తఆలా వారికి స్థిరత్వము ప్రసాదించాలని ఈ పీడితులను మనము మన దుఆలలో గుర్తుంచుకోవలెను.**

**అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు ముహమ్మదీయ సమాజ సంస్కరణ కొరకు పంపవలసిన, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన నిజమైన దాసుని రాక గురించి భవిష్యవాణి చేసిన వ్యక్తిని అన్వేషించుము.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 07.04.2017 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

ఇంకా అధికారికంగా జమాఅత్ స్థాపించక ముందే, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా బైఅత్ తీసుకోక ముందే వారు అలైహిస్సలాం వ్యతిరేకతకు గురగుచున్నారు. వారిని వ్యతిరేకించుటలో ముస్లిములే కాదు ముస్లిమేతరులు కూడ శక్తిమేర ప్రయత్నించారు. ఇప్పటికి ప్రయత్నించుచున్నారు. నేడు ముందు వరుసలో ముస్లిములే యున్నారు. అయినను వారి జమాఅత్‌ను అల్లాహ్ తఆలా పెంచుచూనే యున్నాడు. అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచములోని 209 దేశములలో ఇప్పుడు జమాఅత్ స్థిపరడినది. ప్రత్యేకంగా ముస్లిం దేశములలో ఎక్కడైనా జమాఅత్ వైపు ప్రజలు ఎక్కువ దృష్టి సారించినా అక్కడ ప్రణాళికబద్ధంగా జమాఅత్ వ్యతిరేకత మొదలగుచున్నది. కొందరు రాజకీయ నాయకులు, ఉలమాల ప్రభావమునకు ప్రభుత్వ అధికారులు గురి కావడమే కాక న్యాయస్థానములోని న్యాయమూర్తులు కూడ ఈ వ్యతిరేకతలో భాగస్వాములగుచున్నారు.

ఈ రోజులలో అల్‌జీరియా అహ్మదీయులు హింసకు గురగుచున్నారు. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం తన మసీహ్ మౌవూద్ ప్రకటనలో అసత్యుడు, అతడు మసీహ్ మౌవూద్ కాదు, నవూజుబిల్లాహ్ ఇస్లాం వ్యతిరేక శక్తుల ఏజంట్ అని, ఇస్లాం వ్యతిరేకత శక్తుల సహాయము, పశ్చిమ దేశాల, ప్రత్యేకంగా ఆంగ్లేయుల అండదండలు అతనికి గలవు, వారి ద్వారనే అతడు నిలబెట్టబడ్డాడని మీరు అంగీకరించాలని ప్రభుత్వ అధికారులు అంటున్నారు. లేనిచో కారాగారము, జరిమానాకు సిద్ధమగుము. క్రూర నిర్ణయములు చేసి వారిని కారాగారములలో వేయుచున్నారు. భారీ నగదు జరిమానాలు విధించుచున్నారు. వారికి స్థిరత్వం కలగాలని, వారిని హింస నుండి రక్షించాలని ఆయా అమాయకులు, పీడితులను మనము మన దుఆలలో గుర్తుంచుకోవలెను.

ఇదే విధముగా పాకిస్తాన్ అహ్మదీయులను కూడ తమ దుఆలలో గుర్తుంచుకొనుము. అక్కడ కూడ ప్రత్యేకంగా పంజాబ్‌లో ప్రణాళికబద్ధంగా దౌర్జన్యము జరుగుచున్నది. ముస్లిం దేశములలో అశాంతి స్థితి, ఒక దేశమునకు మరో దేశముతో గల సంబంధముల స్థితి వివేకులకు ఆలోచించుటకు సరిపోవును. ఈ పరిస్థితులలో అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు ముహమ్మదీయ సమాజ సంస్కరణ కొరకు పంపవలసిన, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన నిజమైన దాసుని రాక గురించి భవిష్యవాణి చేసిన వ్యక్తిని అన్వేషించుము. మసీహ్ మౌవూద్ ఆగమనము గురించి అల్లాహ్ తఆలా, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన సంకేతములు సంభవించినవి.

ఇంకా జరుగుచున్నవి. ముస్లిముల గొప్పతనమును మరల స్థాపించుటకు ఇదొక్కటే మార్గము గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు నేను మసీహ్ మౌవూద్‌గా అవతరించాను. తలచినచో మీరు స్వీకరించుము లేదా తిరస్కరించుము. కాని మీ తిరస్కరణతో ఏమియును జరగదు. అల్లాహ్ తఆలా ఆశించినదే సంభవించును. నన్ను వ్యతిరేకించే వారు నన్ను కాదు అల్లాహ్ తఆలాను వ్యతిరేకించుచున్నారు.

జమాఅత్‌నకు వ్యతిరేకంగా జరుగుచున్న ప్రయత్నములు గతములో ఏమి చేయలేక పోయినవి. ఇక ముందు కూడ ఏమియును చేయలేవు. ఇన్షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా సహాయము సదా హజ్రత్ మసీహ్ మౌవూద్‌తో గలదు. శత్రువు సదా విఫలము, అసఫలమైనట్లు మనము చూచితిమి. భవిష్యత్తులో కూడ ఇన్షాఅల్లాహ్ అగుచుండును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వ్యతిరేకత ఎదురైన చోట ప్రచారమునకు మార్గములు తెరుచుకొనును. అల్ జీరియాలోని జమాఅత్ ప్రాచీన జమాఅత్ కాదు. కాని ఈ వ్యతిరేకత వల్లనే అల్లాహ్ తఆలా వారికి విశ్వాసములో గట్టిదనము ప్రసాదించుచున్నాడు. వారి కొరకు ప్రచార మార్గములు కూడ తెరుచుచున్నాడు. అక్కడి అహ్మదీయులు ఇట్లు వ్రాశారు. దేశములో ప్రచారము ఎలా చేయాలని మేము ఆందోళన చెందుచుంటిమి. అల్లాహ్ తఆలా స్వయముగా ఈ వ్యతిరేకత వలన ప్రచారమునకు ఏర్పాట్లు చేశాడు. దీవుల అహ్మదీయులు కొందరు ఇట్లు తెలిపారు. కొందరు ప్రతికూల ప్రభావమునకు లోనవుచున్నారు. కాని చాలా మంది జమాఅత్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనను తెలుసుకున్నారు. జమాఅత్‌నకు వ్యతిరేకంగా జరుగుచున్నది పొరపాటని కూడ అర్థము చేసుకున్నారు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణకు ఇదే సరియైన సమయము. మునుగుచున్న ఇస్లాం నావను రక్షించడానికి అల్లాహ్ తఆలా నిర్ణయము మేరకే వారు వచ్చి యుండిరి. స్వయముగా ముస్లిముల వ్యాఖ్యములు పత్రికలలో ప్రచురితమగుచున్నవి. తమ ఉపన్యాసములలో కూడ వారీ విషయమును ప్రస్తావించెదరు. ముస్లిం సమాజమును రక్షించడానికి ఎవరైనా రావలెనని అన్నారు. కాని మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని కాక మరొకరు రావలెనని అంటుంటారు.

అల్లాహ్ తఆలా తరపున అవతరించానని అనే వ్యక్తిని వీరు నమ్మకుండా నిరాకరించుచున్నారు. శత్రుత్వము నెరుపుచున్నారు. ఇంత వ్యతిరేకత ఎదురైనను ప్రతి సం॥ లక్షలాది మంది అహ్మదియ్యత్‌లో ప్రవేశించుచున్నారు. ఇది అల్లాహ్ తఆలా సహాయము అహ్మదియ్య జమాఅత్ వెంట, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట గలదని సాక్ష్యము. తాము ఎలా అహ్మదీయులైనారో తెలుపుచు చాలా మంది ఉత్తరములు వ్రాస్తారు. సత్యస్వభావికులు స్వీకరించుటకు అల్లాహ్ తఆలా ఎలా ఏర్పాట్లు చేయుచున్నాడో ఆయా సంఘటనలను చదివి ఆశ్చర్యము కలుగును. కొన్ని సంఘటనలను ప్రస్తావింతును.

నేను తెలుపుచున్న మొదటి సంఘటన కూడ అల్‌జీరియాకు సంబంధించినదే. అక్కడ ఇప్పుడు వ్యతిరేకత చాలా తీవ్రస్థాయికి చేరినది. వారిట్లు వ్రాశారు. అహ్మదియ్యత్ గురించి తెలియక ముందు రాత్రి నేనొక స్వప్నము చూచితిని. ఒక ఎత్తైన విశాలమైన పెద్ద గదిలో చాలా మందితో సహా నేను కూడ వరుసలో నిలబడియున్నాను. దాని ఒక వరుస చివరలో ఇద్దరు వ్యక్తులు యున్నారు, మా వరుసలో నిలబడ్డ ప్రతి వ్యక్తి ఎంతో ఉత్సాహముతో ఆ ఇద్దరి వ్యక్తులలో కుడి వైపు నిలబడ్డ వ్యక్తితో కరచాలనం చేసి హాల్ ద్వారము వైపు పోవుచున్నాడు. అనగా ఈ పొడవైన వరుసలో ఆ ఇద్దరి వ్యక్తులలో ఒకరితో కరచాలనం చేయడానికే సిద్ధము చేయబడెను. నేను చాలా దూరము నిలబడే ఇద్దరిలోని ఒకరితోనే ఇంత ఉత్సాహముతో ఎందుకు ప్రజలు కరచాలనం చేయుచున్నారని అన్నాను.

ఇద్దరితో ఎందుకు కరచాలనం చేయరు? సమీపానికి చేరుకోగానే నేను చూచినదేమనగా ఆ ఇద్దరిలో ఒకరు తెల్ల గడ్డము కలిగి యుండగా అతని కుడి వైపు మరొకరు నల్ల గడ్డము, జుట్టు కలిగి మధ్య ఎత్తు, గోధుమ రంగు గల వ్యక్తి యున్నాడు. నా వంతు రాగానే నేను తెల్ల గడ్డము గల వ్యక్తి వైపు చేతులు చాపగా నల్ల గడ్డము, గోధుమ రంగు గల వ్యక్తి వైపు సంజ్ఞ చేసి వీరికి సలాం చేయండని అనిరి. కనుక ఎంతో ఉత్సాహముతో వారితో కరచాలనం చేశాను. నా హృదయము అతని ప్రేమలో లీనమైపోయినది. నన్ను చూసి వారు చిరునవ్వు నవ్విరి. వారి నవ్వులో ఎంత మాంత్రికము యుండెననగా వారి నవ్వును నేనింత వరకు మరచిపోలేదు. అహ్మదియ్యత్ గురించి తెలియగా నేను ఎమ్.టి.ఏ.చూడడం మొదలు పెట్టాను. ఆయా ఆరంభ రోజులలోనే ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రము చూపబడెను. కొంత సమయము తరువాత నా (హుజూర్ ఖలీఫా ఖామిస్) చిత్రము వచ్చినది. వారిద్దరిని చూచి నాకు నా స్వప్నము గుర్తుకు వచ్చెను. స్వప్నములో చూపబడిన తెల్ల గడ్డము గల వ్యక్తిని నేను (హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా) కాగా నల్ల గడ్డము వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం. వారిని కలవాలని నేను సంజ్ఞ చేయుచుంటిని. వారింకా ఇట్లు తెలిపిరి. అనంతరం ఇంటర్నెట్ ద్వారా అహ్మదీయులతో సంప్రదింపులు ఏర్పడినవి. వివిధ ప్రశ్నలు చేసిన తరువాత సంతృప్తి కలుగగా బైఅత్ చేశాను.

మరొక వ్యక్తి సంఘటనను చూచి అల్లాహ్ తఆలా వారిని ఘెరావ్ చేసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో చేర్పించెనని అనిపించుచున్నది. వారి ఏదో ఒక పుణ్యము అల్లాహ్ తఆలాకు నచ్చినది కావచ్చు. వీరు నామము అబ్దుల్ హాది. ఈజిప్టుకు చెందినవారు. ఎమ్.టి.ఏ. అల్ అరబియ్య ద్వారా అహ్మదియ్యత్ పరిచయమైనది. అదెంతో మంచి కార్యక్రమము. అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల ప్రవక్తృత్వము, దైవవాణి పొందు విషయము అర్థము కాకుండెను. నేను అల్‌హవారిల్ ముబాషిర్ కార్యక్రమానికి ఫోన్ చేయుటకు చాలా సార్లు ప్రయత్నించాను. కాని ప్రతి సారి విఫలమైనాను. సంప్రదింపులు ఏర్పడలేదు. ఒక్క ప్రశ్నకు సమాధానము వెతుకుచుంటిని. ఇతర ప్రవక్తల వలె జమాఅత్ స్థాపకులు కూడ అమయాకులేనా, వారికి దైవవాణి అందుచుండెనా అనేదే నా ప్రశ్న. దీనికి అవునని నాకు సమాధానము లభించినచో నేను అదే రోజు ఈ చానల్‌ను నా పట్టిక నుండి తొలగించేవాడిని. ఎందుకనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత దైవవాణి అంతమైనది, ఈ విషయమును విశ్వసించేవాడు అసత్యుడని నేను నమ్మేవాడిని. కాని అల్లాహ్ తఆలా నిర్ణయము మేరకు నేనెప్పుడు ఫోన్ చేసినా విఫలమైనాను. ఫలితముగా నేను ఎమ్.టి.ఏ. చూస్తుండేవాడిని. క్రమేణ ఇతర విషయములన్నిటితో పాటు ఖత్మె నబువ్వత్ విషయము కూడ నాకు అర్థమైనది. తుదకు ఇమాముజ్జమాన్ మసీహ్ మౌవూద్ బైఅత్ చేయక మరో మార్గము నాకు మిగలలేదు. కనుక బైఅత్ పత్రము పూరించి నేను పంపాను. బైఅత్ చేసిన తరువాత ఈ సందేశము ఇతరులకు కూడ అందించాలని నేను ఆశించితిని. ఇందుకు నేను నా సమీప మిత్రున్ని ఒకరిని ఎన్నుకున్నాను. నా మాట వినునని అతని గురించి నాకు చాలా నమ్మకముండెను. నేనతనికి అహ్మదియ్యత్ సందేశము అందించాను. కాని ఊహించిన విధముగా అతడు తీవ్ర ఆంగ్రహానికి గురై, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవమానించడం మొదలు పెట్టెను. విధి లేక నేను అతన్ని విడిచి దుఃఖముతో ఆందోళన కలిగిన మనసుతో ఇంటికి చేరుకున్నాను. అలవాటు ప్రకారము నేను ఎమ్.టి.ఏ. ఆన్ చేశాను. అప్పుడు ఎమ్.టి.ఏ. ప్రసారాలలో భాగంగా ఆలె ఇమ్రాన్ ఈ సూక్తి పఠించబడుచుండెను. فَاِنْ كَذَّبُوْكَ فَقَدْ كُذِّبَ رُسُلٌ مِّنْ قَبْلِكَ جَآءُوْ بِالْبَيِّنٰتِ وَالزُّبُرِ وَالْكِتٰبِ الْمُنِيْرِ అనగా వారు నిన్ను తిరస్కరించినచో ఇంతకు ముందు కూడ స్పష్టమైన సంకేతములు, దైవ చిహ్నములు, కాంతివంతమైన గ్రంధము తెచ్చిన ప్రవక్తలను వారు తిరస్కరించారు.

ఈ సూక్తి నా హృదయ స్థితిని శాంతింపజేసెను. ఇది అనుకోకుండా జరిగిన విషయము కాదని నాకు నమ్మకమైనది. ప్రవక్తల తిరస్కరణ, అవమానము జరిగినదని ఇది నాకు అల్లాహ్ తఆలా తరపున ఒక సందేశమని గ్రహించాను. కనుక హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో ఇలా జరుగుట క్రొత్త విషయమేమి కాదని గ్రహించాను.

మరొక మహిళ సంఘటన ఇట్లు గలదు. వారు తమ సత్య స్వభావము వలన బైఅత్ చేయు అనుగ్రహము పొందారు. ఆఫ్రికా నివాసురాలు. జోగినీకి సమీపములో పెద్ద నగరము బోకెలో ఒక గ్రామములో యుంటారు. వారిట్లు తెలిపారు. ఒక రోజు మా వద్దకు అహ్మదియ్య జమాఅత్ ఒక ముఅల్లిమ్ వచ్చి, జమాఅత్ ప్రచారము చేశారు. జల్సా సలానాలో చేరాలని ఆహ్వానించారు. సందేశము బాహ్య రూపంలో చాలా మంచిగుండెను. జల్సా సాలానాలో పాల్గొనుటకు నేను మొదట సిద్ధమైనాను. కాని ముస్లిం సంస్థలే, ఉగ్రవాద సంఘటనల వలన ఈ జమాఅత్ కూడ అలాగే యుండునని నేను భావించాను. అందుకే జల్సాలో పాల్గొను సంకల్పమును విడిచిపెట్టాను. కాని వీరు మా గ్రామములో మరల రావలెనని మనసులో దుఆ చేయుచుంటిని. అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక ప్రచార బృందము మా గ్రామమునకు వచ్చెను. ఆ మహిళ మమ్ములను చూచి చాలా ఆనందపడిరి. అల్లాహ్ తఆలా నా ప్రార్థన వినెనని కన్నీరు పెట్టుకొనిరి. ఇలా కుటుంబము మొత్తం బైఅత్ చేసి జమాఅత్‌లో చేరెను.

గేంబియా అమీర్ ఇట్లు వ్రాసిరి. నయాబేని జిల్లాలోని ఒక గ్రామములో ఒక మహిళ సున్నత గారు జమాఅత్‌నకు వ్యతిరేకంగా యుండేవారు. వారు వ్యవసాయము చేసేవారు. కాని గత రెండు సంIIల నుండి వారి పంట మునగిపోతుండెను. మన ఒక అహ్మదీ సోదరి వారితో ఇట్లనిరి. నీవు జమాఅత్‌ను వ్యతిరేకించుచున్నప్పటి నుండి నీ పంట నష్టపోతున్నది. అందుకే నీవు జమాఅత్‌ను వ్యతిరేకించడం విడిచిపెట్టి జమాఅత్‌లో చేరుము. అప్పుడు అల్లాహ్ తఆలా కరుణించును. సరే అనుభవము చేసి చూస్తానని వ్యతిరేకురాలు అనెను. జమాఅత్‌లో చేరిన తరువాత పంట మంచిగా పండడం వలన వారు తమ కుటుంబములోని 8 మందితో కలిసి జమాఅత్‌లో చేరిరి. జమాఅత్‌లో చేరిన తరువాత అల్లాహ్ తఆలా చాలా కరుణించెను.

వ్యతిరేకులు కూడ అల్లాహ్ తఆలా అనుగ్రహము పొందుగాక! అల్లాహ్ తఆలా వారికి విశాల హృదయము ప్రసాదించుగాక! గౌII హాజి లోస్ ఫరీన్ హేన్స్ డేనిష్ అహ్మది గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని హుజూర్ తెలిపారు. మొన్న వారు మృతి చెందారు. انا للہ وانا الیہ راجعون వారి సత్కార్యములు, జమాఅత్ సేవలను హుజూర్ ప్రస్తావించారు. అల్లాహ్ తఆలా వారికి ఉన్నత స్థాయి కలిగించుగాక! వారి సతీమణి, కుమారులు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించాలని, అహ్మదియ్యత్ ప్రకారము ఆమలు చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................